Note Any Comments Here

© 2007 Yahweh's Assembly in Yahshua
2963 County Road 233, Kingdom City, Missouri 65262
View us online at: www.YAIY.org
Call Toll Free: (877) 642-4101
Main Line: (573) 642-4100

For Copies in Telugu
Contact: Branch Office:
Yahweh`s Assembly in Yahshua,
Plot No.204, H.No.10-61,
Church Road, Kamlanagar Colony,
Medipally, Uppal, Hyderabad - 500 039,
Andhra Pradesh, India.



# MINI STUDY

## Must We Meet with Others for Worship?

## ఆరాధించు నప్పుడు మనము ఇతరులతో కలువ వలెనా ?

## సబ్బాతు దినమున క్రమముగా కూడుకొని

***ఆరాధించడము ఎంత ప్రాముఖ్యము?***

**యావె తన నిభంధనను ఇశ్రాయేలుకు అర్పించి నప్పుడు**, ఆయన వారికి దీవెనలు, బద్రత వాగ్దానము చేసెను నిర్గమ 24:1-7 లో ఇశ్రాయేలీయులు వెంటనె ఈ నిభంధనను అంగీకరించిరి. నిర్గమ.25 నుండి ఇశ్రాయేలీయుల బాద్యతను బయలు పర్చును.యావె వారి మద్యలో ఉండుటకు పరిశుద్ద సన్నిధానము కట్టుటకు గాను , వారు ఐగుప్తు దేశములో నుండి తెచ్చుకొనిన చెడులో నుండి సమర్పించు మన్నెను.యావె వారికి ఇచ్చిన దానిలో నుండి కొంత బాగమునే అర్పించు మన్నెను.

క్లుప్తముగా పర్ణశాలను అందులో ఉన్న వస్తువులను ఏలాగు కట్టవలెయునో వారికి ఆజ్ఞపించెను. మరియు వాయిద్యములు ఆరాధన సమయములో ఏలాగు వాడవలనో వారిని హెచ్చరించెను.యావె ,ఈ దినములలోను ఆతడు ఏలాగు ఆరాధింప బడవలెనో మార్గనిర్దేశము చేసెను.

లేవియాకాండవము ప్రత్యేక హెచ్చరికలు, యావె ఆరాధన నిమ్మితవము మనుష్యులకు వ్రాయబడినవి. 23వ అధ్యాయములో సంవత్సర ఏడు పరిశుద్ధ దిముల పండుగలు , సబ్బాతు శనివారము ఏడవ దినమును చదువగలము. ఇశ్రాయేలీయులందరు పరిశుద్ద సమాజముగా ఈ ప్రత్యేక సమయాన కూడుకొన వలెను.

### <u>మనము యారుషలేములో ఆరాధించము</u>

ఆలయము పడ గొట్టబడిన పిదప ,70 సి.ఇ. లో యారుషలేము ముట్టడి వేయగా ఆరాధన యారుషలేములో కొనసాగలేదు. యాషువ, యోహను 4:21 - 23 లో స్త్రతో ఈ సంగతులను ప్రవచించెను. " -అమ్మా,ఒక కాలము వచ్చుచున్నది;ఆ కాలమందు ఈ పర్వతము మీదనైను యారూషలేములోనైనను మీరు తండ్రిని ఆరాధింపరు. నా మాట నమ్ముము;-.....అయితే యథార్ధ ముగా ఆరాధించువారు ఆత్మతో ను సత్యముతోను

తండ్రిని ఆరాధించు కాలము వచ్చుచున్నది; అది ఇప్పుడును వచ్చేయున్నది; తన్ను ఆరాధించువారు అట్టివారే కావలెనని తండ్రి కోరుచున్నాడు."

ఆలయము పడగొట్టబడినందున , మనము సమాజముగా కూడుకొన వలదు అని కాదు గదా? క్రొత్త నిభంధన విశ్వాసులు ప్రత్యేక దినాన సమాజముగా కూడుకొన కూడదా ? మనమే ఆరాధించుకొనవలెనా ,ఇప్పుడు పరిశుద్ధాత్మ భూమి పైకి వచ్చెను గనుక ఇతరులతో కలియకూడదా?

సబ్బాతు దినమున ప్రాచీన ఇశ్రాయేలీయులు కలుసుకొన వలెనని యావె కోరిన యెడల ,ఈ దినాన మనమును ఆలాగు కూడుకొన వలెనని నిరీక్షించడా? తప్పక. మనకు పరిశుద్ధాత్మ సహాయము ఇవ్వబడును,ఈ దినములలో ఏలాగు మనము యావెను ఆరాధించ వలెనన్ని ఆయన వాక్యము లేఖనాలును సహాయ పడవలెను.

## శిష్యుల ముంగిర్తీ

31 సి.ఇ.లో మెస్సయా ఆరోహణ మైనప్పటికిని శిష్యులు విదేయత గలవారై యారుషలేములో నిలిచి ఉండిరి. వారు వారముల పండుగను ఆచరించు చుండగా యావె వారిని అంగీకరించి వారి పై పరిశుద్ధాత్మను కుమ్మరించెను. వారు యారుషలేములో గనుక నిలువక పోయిన యెడల వారు పరిశుద్ధాత్మ శక్తిని అనుభవించ కుండా తప్పి ఉండెవారు.

పరిశుద్ధాత్మ భుమి పై నిత్యము నిలుచుటకు వచ్చునని యాషువ వాగ్దానము చేసెను. యోహాను 14:16-26 పౌలు వివరించినది - యాషువ తండ్రి యొద్దకు ఆరోహణమాయెను గనుక .ఇప్పుడు ప్రత్యేక ఆత్మీయ బహుమానములు మానవులకు ఇచ్చెను. ఎఫెసి.4:8-13.

సమాజములో ప్రత్యేక వరములను ఇచ్చెను. "పరిశుద్ధులు సంపూర్ణులగునట్లు మెస్సయ శరీరము క్షేమమాభివృద్ధి చెందుటకును, పరిచర్య ధర్మము జరుగుటకును ఆయన కొందరిని అపొస్తలులనుగాను, కొందరిని ప్రవక్తలను గాను ఉపదేశకులను గాను నియమించెను." ఎఫెసి.4:13 అపొస్తలుల పదవి విరమించినది, ఎందుకనగా అపొస్తలుడన బడినవాడు మెస్సయ ను చూచిన వడై అద్భుతములు చేయువడై ఉండవలెను.
(అ.కా.1:22; 1కొరింధి.15:7-8: 11కొరింధి.12:12). ప్రత్యేక ఉపాధ్యాయుని ద్వారా లోతైన హెచ్చరికలను నిజ విశ్వాసులకు అనుగ్రహింప బడును. " మనమందరము



సాధ్య పడును. మన తోటి సహోదరులతో ఆత్మ ఫలములను మనము పంచుకొన వచ్చును.

ఎందరైతే వాక్యము ప్రకారము జీవింప గోరుచునారో వారందరు ఒక చోట కుడుకొని ఆత్మవరములను సంఘములో ఎలొహిం మహిమ నిమ్మితము ఉప్యోగ పడాలి , ఇది మంచి నడిపింపు గల సంఘములోనే సాధ్య పడును.

### తోటి సహోదరులలో తగ్గింపు స్వబావము

మన తోటి సహోదరులతో సహవాసము ,మన మెస్సయ తో గల సహవాసము నై ఉన్నది. మత్తయి 25:40 పిల్వ బడినవారందరిని ప్రేమించడము అనునది కష్టకరము నై ఉన్నది. సంఘమును ప్రేమించడమే కన్ని సార్లు కష్టము అవును. మనలను ప్రేమించని వారిని ప్రేమించడము కష్టముగా నుండును. మనము ఒకటి అర్ధము చేసుకొన వలెను ఎక్లిషియాలో అందరిని ప్రేమించడము కష్ఠము కావచ్చును. గాని మనము గ్రహించ వల్సిన విషయము ఏమనగా , మనము సంఘములో సజీవ రాళ్ల వలె అమర్చ బడుచున్నాము . గనుక మనము చెక్కబడు చున్నాము విర్వబడుచున్నాము , ఆలయములో ఒక మంచి పాత్రగా ఎలొహిం మనలను సంఘముగా కూడి నప్పుడు రూపించు చున్నాడు.

యాషువ మెస్సయా ద్వారా ఎలొహింకి అనుకూలములగు ఆత్మ సంబందమైన బలులనర్పించుటకు పరిశుద్ధయాజకులుగా ఉండునట్లు, మీరును సజీవమైన రళ్లవలెనుండి ఆత్మ సంబంధమైన మందిరముగా కట్టబడుచున్నారు. 1 పేతురు 2:5

తోటి సహోదరులతో ఇరుకు మార్గములో నడుచు వారితో కలిసి నడుచుటకు మనము నేర్చుకొవాలి.ఎందుకనగా యాషువ శరీరములో ఉన్నవారందరిని ఎర్పర్చుకొనెను. బహు తీవ్రముగా సంఘములో ఉన్నప్పుడు మనము ఆత్మీయతలో ఎదుగుదము. ఆనందముతోను నిష్కపటమైన హృదయముతోను ఆహరము పుచ్చుకొనుచుండిరి. మరియు ప్రభువు రక్షణ పొందుచున్నవారిని అనుదినము వారితో చేరుచుండెను. అ.కా.2:47.

### పలుమూల గ్రామములో ఉన్నవారికి సహవాసము

ఎందరైతే పలుమూల గ్రామములో ఉనారో వారందరు యావె వాక్యమందు ఆశక్తి గలిగి ఉన్నారు గనుక వారు ద్రశ్య రూపమైన కాసెట్లను లేక ఆడియో కాసెట్లను సబ్బాతు దినాన వాటిని పెట్టుకొని వాటిని చూచి విని ఆత్మీయ మేలులను పొందవలెను.ఆనేక కర పత్రములును మా యందు ఉన్నవి గనుక వాటిని తెచ్చుకొని చదిని పరిశుద్దముగా తమ జీవితమును యావె యందు యాషువ మెస్సయ ద్వారా గడుప వలెను.

శరీరములోని వారు వాక్యమును లోతైన సత్యమును అన్వేషించుదురు.పరిశుద్ధ సిద్ధాంతము సంగములోను నేర్పుదురు.మెస్సయా శరీరమును ఎవరు మహిమ పరచుదురో వారికే తన పరిశుద్ధాత్మ వరమును ఇచ్చును. 1కొరింథీ.12:18.

## కూడుకొనుటకు అలక్ష్యము చేయకూడదు

మెస్సయానకు సమర్పించుకొనిన వారితో సహవాసము చేయుట ఎంతో లోతైన అనుభవము ప్రోత్సహము నై ఉన్నది. మోదటి పునురుధానములో పాలు పొందు వారందు లౌకిక పనుల నుండి విశ్రాంతి తీసుకొని సహోదరులతో సహవాసము చేయుట సంతోష దాయకమైనది. మన ఆలోచనలను మన క్రియలను క్రమపర్చును.మనకు తెల్పబడినది హెబ్రి 10:25.

అలక్ష్యము చేసిన సత్య వచనమును 1 కోరింథీ. 5:4-5 లో చూడగలము, ఒక మనుష్యుడు ఘోర పాపములొ పట్టబడెను, అతని విషయము సంఘమంతా కలిసి ఆ పాపమును విమర్శించ వలెను. .....యిట్టి కార్యము ఈలాగు చేసినవానినిగూర్చి యిదివరకే తీర్పు తీర్చియున్నాను ,½ ఏమనగా, ప్రభువైన యాషువ దినమందు వాని ఆత్మ రక్షింప బడునట్లు శరీరేచ్ఛలు నశించుటకై మన ప్రభువైన యాషువ మెస్సయ బలముతో కూడి వచ్చినప్పుడు అట్టి వానిని సాతానునకు అప్పగింపవలెను. 3,4,5 వచనములు.

పౌలు కొరింథీయులనుహెచ్చరించేది ఏమనగా ఇటు వంటి స్థితులు వచ్చినప్పుడు సంఘముగా కూడి ఈ సమస్యను పరిష్కరించ వలెయును . వారితో అత్మలో ఉన్నను, సంఘముగా కూడి నప్పుడు అధిక శక్తితో నుండుననెను. ఏలయనగా ఇద్దరు ముగ్గురు నా నామమున ఎక్కడ కూడి యుందురో అక్కడ నేను వారి మధ్యన ఉందునని చెప్పెను. మత్తయి 18:20. గనుక సమాజముగా కూడినప్పుడు ఇంకా అద్ధిక శక్తితో నుండును.

## నడిపింపు మరియు సహాయము

యాషువ శరిరికముగా ఇప్పుడు లేకున్నను. అయన తన శరీరముగా ఉన్న గుంపుకు సలహాలు ఇవ్వక విడవలేదు. లేవియుల యాజక దర్మము లేకున్నను, యావె ఏర్పర్చిన వారు యాషువ శరీరముగా ఉన్న సంఘమును నడిపించుదురు.

అందరు ఒక చోట కుడుకొనుట ద్వార యావెను గూర్చియు మరియు ఆజ్ఞలు నేర్చుకొనుట మాత్రము కాక, క్రత్త నిభంధను స్పష్టముగా చెప్పునది మనము తోటి విశ్వాసులతో కలిసి కూడు కొన వలెనని.

మనము కృపలోను జ్ఞానములోను ఎదుగాలి , మనము మెస్సయ శరీరములోని బాగముగా పని చేయాలి. గనుక ప్రతి నియామక సమయమున కలుసుకొను నప్పుడు



విశ్వాసవిషయమలోను యావె కుమారునిగూర్చిన జ్ఞానవిషయములోను ఏకత్వముపొంది, సంపూర్ణపురుషులమగువరకు , అనగా మెస్సయనకు కలిగిన సంపూర్ణతకు సమానమైన సంపూర్ణత కలవారమగువరకు, ఆయన ఈలాగు నియమించెను.” ఎఫెసీ.4:12

### బాప్తీస్మమప్పుడు పరిశుద్ధాత్మ ఇవ్వబడును

అ.కా.2:38 యాషువ రక్షణ నామములో బాప్తీస్మము పొంది నప్పుడు విశ్వాసికి పరిశుద్ధాత్మ వరములు ఇవ్వబడును. పేతురు మాటలను గమనించగలరు. “పేతురు - మీరు మారుమనస్సు పొంది, పాపక్షమాపణనిమిత్తము ప్రతి వాడు యాషువ మెస్సయ నామమున బాప్తిస్మము పొందుడి, అప్పుడు మీరు పరిశుద్ధాత్మ అను వరము పొందుదురు.”

మెస్సయ శరీరముగా పిలువ బడిన వారికందరికి యావె అద్రిశ్య ఆత్మ కంచె వలె వారి చుట్టు ఆవరించియుండును.బాప్తీస్మములో వ్యక్తిత్వములో పరిశుద్ధాత్మ నిలుప బడినది. మనలో నిలిచిన యావె ఆత్మ ఫలించుటకు సహాయపడును.(గలతీ.5:22) . ఫలములు పరిశుద్ధాత్మ వరమునై ఉన్నది,మన జీవితములో పని చేయును ,ప్రేమలోను, సంతోషములోను, సమాధానములోను, ఒపికలోను, దయాలత్వములోను, మంచితనములోను, మరియు విశ్వాస్యతలోను యావె ఆత్మ ప్రేరెపించును.

ఫలములు కల్పుకొని ప్రతి బాప్తీస్మము పొందిన వ్యక్తికి ప్రత్యేక వరము ఇవ్వబడును. ఆ వరమును సమాజము మహిమ నిమ్మిత్తము నుండును. సంగము (యెక్లీషియా) మహిమ నిమ్మితము కాపరి ప్రతి సభ్యుని ప్రోత్సహ పర్చును.

### మెల్కిజడక్ యాజకత్వము

ఈ దినాన ప్రత్యేక లేవి యాజకత్వము లేక పోయినను, యావె, సమాజముకు నాయకునిగా ఉండువారిని నియమించెను. ప్రాచీన ఇశ్రాయేలీయుల ఆచర్ణపై మనకు లాభము ఉన్నది. లేఖనాలు మనకు బహుగా సహాయపడును. కొందరికి యావె ప్రత్యేక భారము పెట్టెను ,వారు వాక్యమును ,సరి యైన సిద్ధాంతములతో మెస్సయ శరీరమును కట్టవలెను.”మరియు సహోదరులారా, మీలో ప్రయాస పడుచు ప్రభువునందు మీకు పైవారైయుండి మీకు బుద్ధి చెప్పువారిని మన్ననచేసి. వారి పనినిబట్టి వారిని ప్రేమతో మిక్కిలి ఘనముగా ఎంచవలెనని వేడుకొను చున్నాము, మరియు ఒకనితో నొకడు సమాధానముగా ఉండుడి. 1థెస్సలొనీకయులకు 5:12,13”.

సమాజము బాద్యత ఎల్డర్స్ మరియు సంఘ పెద్దలది అని పౌలు తెల్పెను.

బాగుగా పాలనచేయు పెద్దలను, విశేషముగా వాక్యమందును ఉపదేశమందును ప్రయాసపడు వారిని, రెట్టింపు సన్మానమునకు పాత్రులనుగా ఎంచ వలెను. 1తిమోతికి 5:17.పాలన అను పదముకు గ్రీక్ లో ప్రోయిస్-టె-మి (*proistemi-Strong`s Exhaustive Concordance (SEC) No.4291* ) అని అంటారు, అర్థము- అందరిలో ముందు నిలుచువాడు, పరిపాలించు వరము గలవాడు, తన పన్నులను బాధ్యతగా చేయువాడున్నై ఉండువాడు.

హెబ్రిలో ఇదే పదమును భిన్నముగా ఉప్యోగించినారు, ఈ వచనమును గమనించండి - మీకు ఎలోహిం వాక్యము బోధించి, మీపైని నాయకులుగా ఉన్నవారిని జ్ఞాపకము చేసికొని, వారి విశ్వాసమును అనుసరించుడి. హెబ్రీయులకు 13:7 తిరిగి 17వ వచనములో గమనించండి - మీపైని నాయకులుగా ఉన్నవారు లెక్క ఒప్పచెప్పవలసి నవారివలె మీ ఆత్మలను కాయుచున్నారు; వారు దు:ఖముతో ఆ పని చేసినయెడల మీకు నిష్ ప్రయోజనము గనుక దు:ఖముతో కాక, ఆనందముతో చేయునట్లు వారి మాట విని, వారికి లోబడియుండుడి. 24 వ వచనము - మీ పైని నాయకులైనవారి కందరికిని పరిశుద్ధుల కందరికిని నా వందనములు చెప్పుడి.....
ఈ వాక్యములో గ్రీక్ లో హీగిఒమై (*hegeomai -Strong`s Exhaustive Concordance (SEC) No.2233* ) అని ఉన్నది. అనగా అధికారముతో శాసించు వారు, అందరిని నడుపువారు.

యావె ఆత్మ, మెస్సయ శరీరమును ప్రోత్సహపరచి, ప్రేరెపించును . వారు లోకములో బలమైన వారిగా తన సత్యములను ప్రకటించుదురు. యావె ప్రతి పని ఎంతో పరిశుద్ధతతోను , క్రమములోను చేయవలెను 1కొరిథి.14:40, ఎల్డర్ అద్యక్షత వహించి క్రమమును పాఠించి యావె ఆరాధనను నడుప వలెను.

**అభిషేకింప బడినవారి ద్వారానే బాప్తీస్మము**

సత్య విశ్వాసులు ఎందరో ఉండరు, వారు చిన్న మందగా ఉందురు లూకా 12:32.ప్రకటన 12:17 శేషింప బడిన బీజము ను వివరించు చున్నది.సాతాను యొక్క ఉగ్రతలోను నమ్మకముగా వాక్యము నెరవేర్చు వారు. నిజమైన విశ్వాసి రక్షకుని అడుగు జాడలలో నడుచుచు నమ్మకముగా నుండును.

అపోస్తలుల కార్యములు ప్రారంభ సమాజ చరిత్రనై ఉన్నది. ఇప్పుడు శిష్యులు అపోస్తలులు అన బడుచున్నారు. (అనగా ప్రత్యేక మిషన్ పై పంప బడిన వారు). మారిన



వారికి బాప్తీస్మము ఇచ్చిరి. అ.కా.2:38-41 బాప్తీస్మము యావె సమాజము ఎల్డర్ ద్వారా జరుప బడవలెను. చేతులుంచి ప్రార్ధన ఎల్డర్ ద్వారనే జరుగ వలెను. అ.కా.8:16-17,19:6 ఆత్మ ఫలము పెద్దల ద్వారా జరుగును 1 తిమోథి.4:14.

## సహవాసము ద్వారా లాభములు:

నూతనముగా యాషువను అంగీకరించిన వారు సహవాసమును అంగీకరించక వారి వారి గృహములలోనే ప్రార్ధించుకొనిరి ,42 వచనములో వారు అపోస్తలుల బోధయందు రొట్టె విరుచుటయందును ఎడతెగక ప్రార్ధించు చుండిరి.

వీరు సహవాసము ప్రాముఖ్యము కాదని వీరి భావము. వారు గృహ ప్రార్ధనలే ముఖ్యమని ఎంచుకొనిరి, తోటి విశ్వాసులతో సహవాసములో కలియుటకైనను ప్రయత్నించలేదు.

కొన్ని మార్లు ఈ విధముగా జరుగును, ఎంతో మంచి వారు క్రమేన సహవాసము నుండి దూరముగా ఉంటు, విచిత్ర బోధలోను , అబద్ధపు సిద్దాంతములో పడుదురు.

సహవాసములో ఇట్టి సంగతులు ప్రారంభములోనే వేరులతో పెరికి వేయబడును. మన ఎదుగుదలలో ఆత్మీయ సహవాసము ముఖ్యమైన పాత్ర వహించును.అందరము కలిసి బైబిలు చదువుతున్న కొలది పరిశుద్ధమైన సిద్దాంతము వచ్చును.యావె సమాజము తోటి సహవాసులను ఉజ్జీవ పరచి వారిని బల పరుచుచు నుండును.పౌలు చెప్పునది , సహవాసము ద్వారానే మనము సంపూర్ణతలోనికి వచ్చెదరు. సమాజముకు ఇవ్వబడిన వరములను వివరించును. 1 కొరింథి.12:7-11 చదువండి.

## అనేక ఆత్మ వరములు:

పౌలు 1 కొరింథి.12 వ అద్యాయములో మెస్సయ శరీరములో పరిశుద్ధాత్మ వరములు కలిసి పని చేయును అని వివరించెను. అపోస్తలుడు మెస్సయా శరీరమును (సంగమును ) మానవ శరీరముతో పోల్చెను. ప్రతి ఒకరికి వారి వారి పాత్ర సంగములో ఉన్నది.గమనించండి అటువలె;మీరు మెస్సయాయొక్క శరీరమైయుండి వేరు వేరుగా అవయవములై యున్నారు. మరియు ఎలోహిం సంఘములో మొదట కొందరిని అపోస్తలులు గాను పిమ్మట కొందరిని ప్రవక్తలుగాను, పిమ్మట కొందరిని బోధకులుగాను, అటుపిమట కొందరిని అద్భుతములు చేయువారిని గాను, తరువాత కొందరిని స్వస్థపరచు కృపావరములు గలవారిని గాను నియమించెను. 1కొరింథీ.12:27-28.మెస్సయా